# Eenadu

## గ్రూప్1 అభ్యర్థులకు ఏపీపీఎస్సీ సూచనలు

ఈనాడు, హైదరాబాద్: గ్రూప్-1 (2011) ప్రధాన పరీక్షలను రాయబోయే అభ్యర్థులకు ఏపీపీఎస్సీ పలు సూచనల్ని జారీచేసింది. క్యాలికులేటర్లు, సైంటిఫిక్ క్యాలికులేటర్లను పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతినిస్తామని తెలిపింది. అయితే ప్రోగ్రాంబుల్ క్యాలికులేటర్లు, సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతినిచ్చేది లేదని వెల్లడించింది. తగిన అధికారి జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని అభ్యర్థులకు సూచించింది.

### *గ్రూపు-1 ఇంగ్లీష్ పరీక్ష 24కు వాయిదా*

గ్రూపు-1 (2011) ప్రధాన పరీక్షల నిర్వహణ తేదీల్లో ఒక మార్పు జరిగింది. తొలుత నిర్ణయించిన ప్రకారం ప్రధాన పరీక్షలు ఈ నెల 13 నుంచి ప్రారంభమై 23వ తేదీ వరకు జరగాల్సి ఉంది. బక్రీద్ దృష్ట్యా తొలి రోజు జరగాల్సిన జనరల్ ఇంగ్లీష్ పేపరు పరీక్షను 24వ తేదీన నిర్వహిస్తామని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. మిగిలిన పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేసింది.